



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం | 5 మే 2025

# రక్తమోడిన జాతీయ రహదారి

- కొప్పోలు ఫ్లైఓవర్ మార్గంలో ఘోర రోడ్డు ప్రమాదం
- వేకువజామున హైవేపై వరస రోడ్డు ప్రమాదాలు
- అయిదుగురు దుర్మరణం, మరో నలుగురికి గాయాలు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదివారం వేకువజామున జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. నలుగురు గాయాలపాలయ్యారు. కొప్పోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి మార్గంలో జరిగిన వరస రోడ్డు ప్రమాదాల్లో రహదారి రక్తంతో తడిచిపోయింది. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. వివరాల్లోకి వెళితే... కొప్పోలు సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాతపడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వేకువజామున 4.50 గంటలకు జాతీయ రహదారిపై ఒక లారీకి పంక్చర్ కావటంతో రోడ్డుకి కుడివైపున డ్రైవర్ లారీని ఆపారు. పంక్చర్



వేసుకొని బయలుదేరుతుండగా తెలంగాణ భువనగిరి నుంచి నెల్లూరు గుడిపల్లిపాడుకి కోడిగుడ్ల లోడుతో వెళుతున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. వెనుకనే హార్వెస్టర్ యంత్రాన్ని తీసుకెళుతున్న మరో వ్యాన్ కోడిగుడ్ల లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కోడిగుడ్ల లారీ తిరగబడి నెల్లూరు నగరానికి చెందిన డ్రైవర్ షేక్ రహీం అలియాస్ రమణయ్య (60), నెల్లూరు రూరల్ మండలం గుడిపల్లిపాడుకి చెందిన క్లీనర్లు రావినూతలబాబు (42), రావి నూతల నాగేంద్ర (20) మరణించారు. మరో 10 నిమిషాలకు అదే మార్గంలో వ్యతిరేక దిశలో ఓ ఇటుకల ట్రాక్టర్ వస్తుండగా ఓ వ్యాన్ ముందు నుంచి ఢీకొట్టింది. ఈ వ్యాన్‌ను వెనుక వస్తున్న మరో కారు వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి.

**దైవ దర్శనానికి వెళ్తూ ..**

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పురావూరు గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు తిరుమల దర్శనానికి కారులో బయలుదేరాయి. కొప్పోలు

మిగతా 3లో









# అందరికి న్యాయం అందాలి

## శింగరాయకొండలో కోర్టు ఏర్పాటు శుభపరిణామం

## సివిల్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తులు

శింగరాయకొండ, మేజర్‌న్యూస్: శింగరాయకొండలో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు హాజరై కోర్టు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కోర్టు భవనాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు ప్రారంభోత్సవం చేశారు. జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ వై.లక్ష్మణరావులు కోర్టులోని కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన హైకోర్టు న్యాయమూర్తులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఏ.భారతి అధ్యక్షతన జరిగిన సభలో జస్టిస్ టి.రాజశేఖర్‌రావు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఈ కోర్టు చాలా అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందే విధంగా ఈ కోర్టు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కోర్టు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జస్టిస్ కే.మన్మథరావు మాట్లాడుతూ శింగరాయకొండకు కోర్టు అవసరమని చాలా ఏళ్ల క్రితమే గుర్తించామన్నారు. ఇక్కడ న్యాయవాదులు కందుకూరు కోర్టుకు వెళ్లడం ద్వారా వృత్తిపరంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ప్రస్తుతం నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు శింగరాయకొండకు వచ్చి ఈ కోర్టును ప్రారంభించడం చాలా మంచి శుభ పరిణామం అని అన్నారు. జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కోర్టు ఎంతో మందికి ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. జస్టిస్ డాక్టర్ వై.లక్ష్మణరావు మాట్లాడుతూ శింగరాయకొండలో వరాహ

మిగతా 3లో



## దూబగుంటలో

# ట్రిపుల్ ఐటి నెరవేరేనా?

- వైసిపి అధికారంలోకి రాగానే ట్రిపుల్ ఐటి ధ్వంసం
- ట్రిపుల్ ఐటీ పైలాన్‌ను ఐదేళ్ల క్రితం ధ్వంసం చేసిన దుండగులు
- పైలాన్‌ను ధ్వంసం చేసిన దుండగలకు శిక్ష పడేనా?
- ధ్వంసం చేసిన ప్రదేశంలోనే మరలా నిర్మిస్తామంటూ నాడు వాగ్దానం
- బల్లిపల్లిలో ఏర్పాటు చేసేందుకు వైసిపి హయాంలో పరిశీలన
- కూటమి వచ్చిన తర్వాత దూబగుంట, బల్లిపల్లి ప్రాంతాల్లో స్థలాల పరిశీలన




అప్పట్లో శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, జిల్లా ప్రజాప్రతినిధులు

# నీట్ పరీక్షలు ప్రశాంతం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఆదివారం జరిగిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఒంగోలులోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయం, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజీల్లో ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 1473 మంది అభ్యర్థులకు గాను 1428 మంది హాజరైనట్లు పరీక్షల నిర్వహణ సిటీ కోఆర్డినేటర్ మనీష్ తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు

మిగతా 3లో





- పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పరిశీలన
- భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ దామోదర్

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన నీట్ యుజి 2025





బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ను (నీట్ యు. జి. 2025) ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆదివారం, నీట్ యు.జి.పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చీరాల యార్లగడ్డ అమియాపూర్ణాంబ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ యూజీ 2025 పరీక్షా కేంద్రాలకు కలెక్టర్ చేరుకుని భద్రతా ఏర్పాట్లను, పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన గదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క గదికి 24 మంది విద్యార్థుల చొప్పున కేటాయించడమైనదని అన్నారు. యార్లగడ్డ అన్నపూర్ణంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంలో 240 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 235 మంది విద్యార్థులు హాజరుకాగా, 5 మంది గైర్హాజరైనట్లు, అదేవిధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రంలో 176 మంది విద్యార్థులను కేటాయించగా 169 మంది విద్యార్థులు హాజరయ్యారని 7 మంది గైర్హాజరు అయినట్లు ప్రధాన ఆచార్యులు దృష్టికి తెచ్చారు. నీట్ యూజీ పరీక్షా సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాం త వాతావరణంలో నీట్ యు. జి పరీక్ష జరిగిం దని,అధికారులు పకడ్బందీగా పరీక్షను నిర్వహించి నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్ర శేఖర్, కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు, నీట్ యూజీ నోడల్ అధికారి మృదుల, చీరాల తహసిల్దార్ గోపాలకృష్ణ, డి ఎల్ డి ఓ పద్మావతి, కళాశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కోమలి గ్రామంలో కంబాల వారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ వెంకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. కలకోట కిషోర్ రెడ్డి,తంబాల శివరామ కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి,మోహన రెడ్డి, శంకర్ రెడ్డి,బసివి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములపాలెంలో ఘనంగా అమ్మవారి తిరునాళ్ల



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో కొలువై ఉన్న త్రిశక్తి ఆలయంలో అమ్మవారి తిరునాళ్ల ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారికి విశేష పూజలు, పూలతో అలంకరణ, ప్రత్యేక పూజలు, పొంగళ్ల నైవేద్యం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం కనక తప్పెట్ల తో, మేళ తాళాలతో, విచిత్ర వేషధారణలతో, విద్యుత్ వెలుగులతో గోవింద గోవింద అను నామ స్మరణలతో సాగే అమ్మ ఇష్టమైన సిరులు కురిపించే విద్యుత్ ప్రభను మహిళా భక్తులు గ్రామవీధుల్లో ప్రదర్శనగా తీసుకువెళ్లారు. భక్తులు వేలాదిగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన నామన



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలో చీరాల పట్టణం యార్లగడ్డ అమియా పూర్ణాంబ ప్రభుత్వ మహిళ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షకు హాజరైన 404 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఉత్తమ ఫలితాల్లో జిల్లా కు ప్రథమ స్థానం సాధించాలని కోరారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంబిబిఎస్, బీడీఎస్, బి ఏ ఎం ఎస్, బి హెచ్ ఎం ఎస్ వంటి మెడికల్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కొరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబిల్టీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ జిల్లా లోని చీరాల పట్టణం యార్లగడ్డ అమియాపూర్ణాంబ ప్రభుత్వ మహిళ కళాశాలలో, ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల లో ప్రవేశ పరీక్షల్లో హాజరైన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్ ప్రధానం



బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి వారి పాలెం, డ్రైవర్స్ కాలనీ, మరుప్రోలువారిపాలెం కు చెందిన విభిన్న ప్రతిభావంతులు ఐదుగురుకు వీల్ చైర్లు సుమారు 50/– వేల రూపాయలు ఖరీదు చేసేవి వారి నివాస గృహముల వద్దనే పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ వీల్ చైర్లు పంపిణీకి సహకరించిన రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ నార్త్ అధ్యక్షుడు బాలకోటి రెడ్డి, షార్ ప్రాజెక్ట్స్, రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ, రోటిరి క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు సౌజన్యంతో నిరుపేదలైనటువంటి వివిధ ప్రతిభావంతులైన వారికి వారి నివాస గృహముల యందు స్వయంగా వెళ్లి వారికి వీల్ చైర్ లను అందజేశామన్నారు. వీల్ చైర్లు కు సాయం చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ నార్త్, షార్ ప్రాజెక్ట్స్ , రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ వారికి, ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రోటరీ సీనియర్ సభ్యులు బూర్లె రామ సుబ్బారావు, కొత్త ఆంజనేయ వరప్రసాద్లకు లబ్ధిదారులు తరఫున, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరఫున కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్యంపై వార్డులు పరిశీలించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం కార్యాలయం ఎదుట ప్రవహిస్తున్న మురుగునీటి త్రవ్వకాలువ పూడిక పనులు తీయటం విస్మరించారు. వేసవి కలంలో అకాల వర్షాలు కురవడంతో కాలువ ప్రవాహాన్ని పిచ్చి మొక్కలు అడ్డుకుంటున్నాయి వీటిపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో ఆదివారం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పర్యటించారు. వార్డుల నందు పారిశుధ్యం పై శానిటరీ ఇన్స్పెక్టర్లతో స్వయంగా తిరిగి పరిశీలించారు. ప్రతిరోజు నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాలను గురించి కార్మికులను నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. డ్రైనేజీలలో పూడిక తీత పనులు తప్పక చేపట్టాలన్నారు. రోడ్ల మార్జిన్ ల నందు చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వార్డుల నందు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీ పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పట్టణం లోని అన్ని డ్రైనేజీలను శుభ్రపరచాలన్నారు. అనంతరం సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార నాణ్యతను స్వయంగా తిని సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి అన్నారు. వారి వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ సి. హెచ్.కరుణ ఉన్నారు.

## చీరాలలో గాలివాన బీభత్సం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో భారీ వడగండ్ల వాన కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం భారీగా కురవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మరోపక్క భారీ గాలుల తీవ్రత చెట్లు, హోర్డింగులు, ఇంటి పైకప్పులు ఊడి నేలమట్టమయ్యాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై పడిన హోర్డింగ్ లతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఇక రోడ్ల పై నిలిపిన బైక్ లు, కార్లు, ఆటోలు కిందపడి డామేజ్ అయ్యాయి. గడియార స్తంభం సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్డు, మున్సిపాలిటీ,కొత్తపేట, విట్టల్ నగర్,పేరాల, వేటపాలెం వద్దే సంఘం భారీ గాలులకు ప్రజల ఇళ్లల్లోకి పరుగులు తీశారు.

**పిడుగుపాటుకు రెండు ఎద్దుల మృతి....**

చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో పిట్టు పోతురాజుకు చెందిన రెండు ఎద్లు పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాయి. అదేవిధంగా వడ్డే సంఘానికి చెందిన కొమ్మబోయిన శ్రీనివాసరావు ఇంటిపై పిడుగు పడటంతో మేడ మీదకి ఎక్కే మెట్లు పూర్తిగా ధ్వంసమై విద్యుత్ మీటర్లు కాలిపోయాయి. మరోపక్క మేరీ క్రిస్టియన్ పేటలో పిడుగు పడి ఓ కొబ్బరి చెట్టులో మంటలు వ్యాపించి దద్దమయింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన గాలివాన బీభత్సానికి పిడుగులు పడి చీరాల ప్రజలలో అలజడి సృష్టించాయి.

## సిఏలకు 'ఏఐ'లో శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఐసిఎఐ భవన్‌లో జరిగిన శిక్షణ కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా బ్రాంచ్ చైర్మన్, సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మానవ మేధస్సు తోటి పోటీగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పోటీ పడడానికి సంసిద్ధులై యున్న దన్నారు. ఎఐతో తక్కువ మంది ఉద్యోగులతోటి ఎక్కువ పనిని చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ చార్టెడ్ అకౌంట్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో శిక్షణ తీసుకోవాలన్నారు. ఈనెల 4,5,6వ తేదీల్లో జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు యూనియన్ బ్యాంక్ డిజియం వి.రవికుమార్, పి.శ్రీమన్నారాయణ స్టేప్ సిఇఓ పాల్గొంటాం న్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎన్ విజయకు మార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూరపాటి సుబ్బారావు, యంవి విజయ్ కుమా ర్, ఆర్ఎల్ఎన్ రామ్‌ప్రసాద్, బైసాని జగన్మో హన్ రావు, చైతన్య రెడ్డి, సిఏ సభ్యులు పాల్గొన్నారు.



## భగీరథ మహర్షి జయంతిలో తాండ్ర

బాపట్ల మేజర్ న్యూస్: భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి దేశ ప్రజలకు భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు బాపట్ల జిల్లా డి ఆర్ ఓ గంగాధర గౌడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ గంగాధర గౌడ్, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు లు మాట్లాడుతూ, కపిల మహర్షి శాపం వలన భస్మమైన తన ఆరవై వేల మంది పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూరాలీ అంటే గంగా నదిని భూమి పైకి తేవాలి అనే సంకల్పంతో కఠోర దీక్ష చేసి కైలాసం నుండి గంగా నదిని భూమి మీద కు తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కఠినమైన కార్యాలను సాధించుకునేందుకు ప్రతి ఒక్కరూ భగీరథ మహర్షి నీ ఆదర్శంగా తీసుకుంటారు అని తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై అవగాహన కల్పిస్తున్న బిజెపి యువ మోర్చా

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణ బి జె పి యువ మోర్చా ఆధ్వర్యంలో 19,27 వార్డులలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆదివారం ముస్లిం సోదరులకు వక్ఫ్ సవరణ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ మోర్చా అధ్యక్షులు నాళం నరేష్ మాట్లాడుతూ 31 శాతం ముస్లింలు ఈరోజుకి దారిద్య రేఖకు దిగువనే జీవితాలు గడుపుతున్నారని వక్ఫ్ ఆస్తుల ద్వారా వారి సంక్షేమానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. పేద ముస్లిం విద్యార్థుల స్కాలర్షిప్లు దోపిడి వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురవుతున్నాయని, దీనివలన అసలైన విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోతున్నారని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి రాము, సుజిత్, విజయ్, ఆలపాటి బాలాజీ, బొమ్మిశెట్టి శ్రీను, కొండ సూర్య, చీమకుర్తి నారాయణ, చంద్ర, మహేష్, కోట సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## అందరికి న్యాయం అందాలి

**మొదటి పేజీ తరువాయి** లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చాలా ప్రసిద్ధి కలిగిందని, ఈ ప్రాంతం అంతా ప్రశాంతమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఏర్పాటు చేసిన కోర్టు కక్షిదారులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామో దర్ మాట్లాడుతూ ఈ కోర్టు ద్వారా కేసులు త్వరగా పరిష్కారమై కక్షిదారులకు సత్వర న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నె బోయిన శ్రీనివాసులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయ మూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి వచ్చిన న్యాయమూర్తులకు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా జడ్జి ఏ.భారతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సన్నెబోయిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.





## నీట్ పరీక్షలు ప్రశాంతం

**మొదటి పేజీ తరువాయి** ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. డి.ఆర్.ఆర్.ఎం మున్సిపల్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేసి సదుపాయాలు, చెకింగ్, భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎస్పీ వెంట పోలీసు అధికారులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన జాండ్రపేట పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం జరిగింది. వేటపాలెం మండలం చేనేతపురి కాలనీ సమీపంలోని జగనన్న కాలనిలో నివాసముంటున్న దిలీప్ కుమార్ సరోజిని దంపతుల చిన్న కుమారుడు సరిసిని బుజ్జిబాబు(18) చీరాలలోని మనం అపార్ట్మెంట్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న డీమార్ట్ వద్ద సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం విధులు ముగించుకొని ఇంటికి వెళ్లి ఒంట్లో అనారోగ్యంగా ఉండటంతో జాండ్రపేట వద్ద మెడికల్ షాపులో టాబ్లెట్స్ తీసుకుని ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డు వైపు అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించారు. అయితే ఆపాటికి యువకుడు పరిస్థితి విషమించడంతో వైద్య పరీక్షలు చేసిన వైద్యులు గుంటూరుకు తరలించాలని సూచించారు. గుంటూరుకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలలోని మార్చ్యురీ గదికి తరలించారు.

# దూబగుంటలో ట్రిపుల్ ఐటి నెరవేరేనా?

పామూరు, మేజర్‌న్యూస్: ఆరేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం హాయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పామూరు మండలంలోని దూబగుంట వద్ద ఏపిజె అబ్దుల్ కలాం ట్రిపుల్ ఐటి నెలకొల్పేందుకు శంకుస్థాపన చేశారు. తరువాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన పైలాన్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. చంద్రబాబు పేరుతో ఉన్న శిలాఫలకాన్ని పగలగొట్టారు. ట్రిపుల్ ఐటి కళాశాల ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసిన పైలన్‌ను ధ్వంసం చేయడంతో టిడిపి నేతలు ఆప్రదేశాన్ని సందర్శించి అక్కడే నిర్మిస్తామంటూ ఛాలెంజ్ కూడా విసిరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ నిర్మించకుండా కాలయాపన చేసి బల్లిపల్లి వద్ద నెలకొల్పేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు స్థలాన్ని పరిశీలించారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన పైలాన్‌ను గత వైకాపా అమానుషంగా పగులగొట్టి ఉంటే బల్లిపల్లిలో పెట్టేందుకు స్థలాన్ని ఎందుకు పరిశీలించారో అర్థం కావడం లేదంటూ





రాజకీయ విశ్లేషకులు తలలు పట్టుకుంటున్నారు. దూబగుంట వద్ద ట్రిబుల్ ఐటీకి కలిసి వచ్చే అంశాలు నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్, ఎన్‌హెచ్ 565 హైవే, ఎన్‌హెచ్ 167బి, విజయవాడ బెంగుళూరు ఎక్స్ ప్రెస్ హైవే జాతీయ రహదారి, ప్రముఖ పుణ్యక్షేత్రాలు అనుమలకొండ, మాలకొండ స్వామి టెంపుల్, నర్రవాడ వెంగమాంబ టెంపుల్, నారాయణస్వామి టెంపుల్ బైరవకోన విద్యార్థులకు దగ్గరగా పామూరు పట్టణం దగ్గరలో ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన పైలాన్‌ను ధ్వంసం చేసిన దుండగులకు శిక్ష పడేనా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల చెర్లోపల్లి మండలంలో బయో గ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ త్వరలో కనిగిరికి వస్తా ట్రిపుల్ ఐటీకి భూమి పూజ చేస్తా అని హామీ ఇచ్చారు. చంద్రబాబు శంకుస్థాపన చేసిన పైలాన్ ధ్వంస చేసిన దూబగుంట ప్రాంతం వద్ద ఏపీజే అబ్దుల్ కలాం ట్రిపుల్ ఐటీ కళాశాల భూమి పూజ చేస్తారా లేక బల్లిపల్లి వద్ద భూమి పూజ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.





# రక్తమోడిన జాతీయ రహదారి

**మొదటి పేజీ తరువాయి** వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లికొడుకులు తిరుమలశెట్టి పావని, చంద్రకౌశిక్‌లు మరణించారు. మరో 15 నిమిషాలకు ఇదే మార్గంలో ప్రయాణిస్తున్న ఓ లారీ ప్రమాదాన్ని చూసి బ్రేక్ వేయగా, వెనుక వస్తున్న కారు నెమ్మదిగా పోతుండగా నాగాలాండ్ నుంచి చెన్నై పోర్టుకి వెళు తున్న కంటెయినర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టింది. లారీ, కంటెయినర్ మధ్య కారు ఇరుక్కొని నుజ్జునుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న తిరుమలశెట్టి పావని (35), తిరుమలశెట్టి చంద్ర కౌశిక్ (14) మరణించారు. ప్రమాదంలో తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు (40), బూసి వినయ్, బూసి లావణ్య, 2 ఏళ్ళ లోక్షిత్‌కు గాయాలయ్యాయి. వీరిని ఒంగోలులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. వీరిలో బూసి వినయ్‌కు తలకు బలమైన గాయం తగలటంతో సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. లావణ్య వెన్నెముకకు గాయాలు కావటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు.

*ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ దామోదర్*

ప్రమాదాలు జరిగిన వెంటనే జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ స్వయంగా సంఘటనాస్థలికి చేరుకొని ప్రమాదానికి గురైన కోడిగుడ్ల లారీ, కార్లను జెసిబిలు, పొక్లెయినర్ల ద్వారా బయటకు తీయించి క్షతగాత్రులను హాస్పిటల్స్‌కు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పోస్టుమార్టం కోసం తరలించారు. సంఘటనాస్థలిని ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్.సుశీల, ఒంగోలు డిఎస్‌పి ఆర్. శ్రీనివాసరావు, ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది చేరుఒని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





**SRI VENKATESWARA COLLEGE OF PHYSIOTHERAPY**
ONGOLE - 523001, PRAKASAM (DT) AP.
Cell: 9396315999, 9849307024
Recognised by Govt. of AP, APSAHPC & Affiliated to DR NTR UHS
MPT COURSE ADMISSION NOTIFICATION -2024 - 25
MPT COURSE UNDER UNFILLED / VACANT CONVENER QUOTA & MANAGEMENT QUOTA SEATS AVAILABLE.
ELIGIBILITY : BPT DEGREE - OC/BC - 55% Marks, SC/St - 50% Marks (Excluding ENGLISH)
Degree of Dr. NTR UHS (or) EQUIVALANT DEGREE
AGE : Below 45 Years - OC/BC & Below - 48 Years - SC/ST
The followig Specilities Seats Available:
1) MPT - CARDIO PULMONARY 2) MPT - NEUROLOGY
3) MPT - ORTHOPAEDICS 4) MPT - SPORTS MEDICINE
Note : As per Dr. NTR UHS Norms/ Guidelines Follow.
Any other information Contact in College Office
Sd/- PRINCIPAL

**RPR COLLEGE OF PHYSIOTHERAPY**
Recognised by Govt. of AP, APSAHPC & Affiliated to DR NTR UHS
ONGOLE - 523001, PRAKASAM (DT) AP.
Cell: 9182007257, 9963900028
MPT COURSE ADMISSION NOTIFICATION -2024 - 25
MPT COURSE UNDER UNFILLED / VACANT CONVENER QUOTA & MANAGEMENT QUOTA SEATS AVAILABLE.
ELIGIBILITY : BPT DEGREE - OC/BC - 55% Marks, SC/St - 50% Marks (Excluding ENGLISH)
Degree of Dr. NTR UHS (or) EQUIVALANT DEGREE
AGE : Below 45 Years - OC/BC & Below - 48 Years - SC/ST
The followig Specilities Seats Available:
1) MPT - CARDIO PULMONARY 2) MPT - NEUROLOGY
3) MPT - ORTHOPAEDICS 4) MPT - SPORTS MEDICINE
Note : As per Dr. NTR UHS Norms/ Guidelines Follow.
Any other information Contact in College Office
Sd/- PRINCIPAL

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శ్రీలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మి అమ్మ వారికి వివిధ రకాల పూలతో విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానం పాటి శ్రీలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరణ చేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరణ చేయిస్తువుంటారు. అమ్మవారి జయంతి, తిరునాళ్ల ఉత్సవాలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఇటీవల జరిగిన శ్రీ లక్ష్మి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. హరీష్ అన్నదానానికి భారీ విరాళం అందచేశారు.

## వైభవంగా శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణం, లక్ష్మమ్మ జాతర



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ టెంకాయ చెట్లపాలెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శనివారం రాత్రి శ్రీ సీతారాములు వారి కళ్యాణం, లక్ష్మమ్మ జాతరలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ కార్య క్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ జరుగుతున్న కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబసభ్యులు, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గుడికి విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: అమ్మవారి గర్భాలయములో అవసరమైన పద్మశాలాపీఠము, పంచలోహ నిర్మిత సింహములు దాదాపుగా 11 లక్షలు వెచ్చించిన మొత్తం తమ సంస్థ ద్వారా అందిస్తామని శాసనసభ్యులు నరేంద్ర వర్మ ప్రకటించటం అభినందనీయం అని తెలియజేశారు బండ్లమ్మ తల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి. పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారి వార్షిక మహోత్సవం ముగింపు వేడుకలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి మాట్లాడుతూ చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచినది ఈ ఆలయానికి వచ్చు భక్తుల సౌకర్యార్థం అవసరమైన భూమిని సేకరించడం ద్వారా భక్తులకు విశిష్ట సేవలు అందించవచ్చునని అందుకు అవసరమైన భూదాన శ్రీకారం ఎంతో ప్రసిద్ధమైనదని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ శ్రీ అమ్మవారి ఆలయ ప్రాచీన బంగారు ఆభరణముల శోభాయాత్రకు విచ్చేసిన సందర్భంలో భూదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వారి స్ఫూర్తితో ఆ సమయంలో అక్కడ ఉన్నటువంటి భక్తులు విరాళములు ప్రకటించారు. తోలుతగా శాసనసభ్యులు అమ్మవారి గర్భాలయంలో పద్మశాలాపీఠము, పంచలోహ నిర్మిత సింహములు దాదాపుగా 11 లక్షలు వెచ్చించి తమ సంస్థ ద్వారా అందిస్తామని శాసనసభ్యులు నరేంద్ర వర్మ ప్రకటించటం అభినందనీ యం. ఈ సందర్భంగా తెల్లబాటి శ్రీనివాస రావు దంపతులు ఒంగోలు రూ.2,16,0 00లు, సనక రఘువంశీ రేపల్లె రూ.2,16,000 లు, తలశిల శివప్రసాద్ పొన్నూరు రూ. 1,16,000 లు, కొనకాల బుల్లి బాబు వెల్లటూరు రూ. 1,16,000 లు, దేశ్వాల్ సింగ్ నెల్లూరు రూ.1,16,000లు, దేశిరాజు చంద్రశేఖ రప్రసాద్ గుంటూరు రూ.1,16000 లు, దొంతిరెడ్డి కోటిరెడ్డి భవనం వారి పాలెం రూ.1,16,0 00లు విరాళాలు ప్రకటించా రని తెలిపారు.

## ఆర్ఓబిలను పరిశీలించిన ఎంపి, ఎమ్మెల్యేలు





చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చుండూరు మండలంలోని పలు గ్రామాల ఆర్వోబీల నిర్మాణానికి రైల్వే శాఖ తరపున అనుమతులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆదివారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి మండలంలోని ఐదు గ్రామాల రైల్వే ట్రాక్ల వద్ద నిర్మించే ఆర్ఓబి ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలం లోనే వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం లోని గ్రామాల సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి రైల్వే లెవెల్ క్రాసింగ్ ల వద్ద ఆర్వోబి లు ఏర్పాటు కు సుమారు రూ 261 కోట్లు నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి కేంద్ర మంత్రులకు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట చుండూరు మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాభావం అభినందనీయం: ఎమ్మెల్యే మాలకొండయ్య




చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో సేవాభావం అభినందనీయ మని ప్రతి ఒక్కరూ సేవ చేసే మనసును కలిగి ఉండాలని చేరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల ముంతవర సెంటర్లోని ఎన్వి ఎస్ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో ఎన్నారై వాసవి అసోసియేషన్, కుసుమ శ్రీనివాస్, కృష్ణకుమారి సికింద్రాబాద్ ఆర్థిక సహాయంతో ఆవోపా మహిళా విభాగం చీరాల, ఖమ్మం రోటరీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కృత్రిమ పాదాలు, క్యాలిఫర్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాలకొండయ్య చేతుల మీదగా దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా భావంతో ముందుకొచ్చి కృత్రిమ పాదాలు అందజేయడం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే అన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఒక అదృష్టంగా భావించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆవోపా చైర్మన్ మురళీకృష్ణ, ఆవోపా కమిటీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు వెంకట శ్రీనివాసులకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ సంగీత చరిత్రలో త్యాగరాజ స్వామి కర్ణాట సంగీతానికి సమున్నతమైన స్థానం ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. త్యాగరాజ స్వామి జయంతి సందర్భంగా మంగమూరు రోడ్‌లోని గాయత్రి అమ్మవారి మందిరంలో శ్రీ త్యాగరాజ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు 'త్యాగరాజ స్వామి జీవితం - కృతుల పరమార్ధం' అనే అంశంపై ప్రసంగించారు. సంగీత జ్ఞానానికి భక్తికి మించిన సాధన లేదని నమ్మి నాదోపాసన ద్వారా రాముడిలో ఐక్యమైపోయిన తెలుగు వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి అని అన్నారు. త్యాగరాజ స్వామి పూర్వీకులు ప్రకాశం జిల్లా కాకర్లకు చెందిన వారు కావటం జిల్లా చేసుకున్న అదృష్టంగా అభివర్ణించారు. 24 వేల కృతులను రచించి సంగీతానికే దిశా నిర్దేశం చేశారని అన్నారు. వారి జీవితంలోని మధురమైన ఘట్టాలను, కృతులలోని పరమార్ధాలను తన ప్రసంగం ద్వారా రస రమ్యంగా పలికించి ప్రేక్షకుల కరతాల ధ్వనులు అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు పిన్నంరాజు నరసింహారావు, సభ్యులు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. అనంతరం వసుంధర, నాగలక్ష్మి, మానసి, ప్రవల్లిక, దేవసేన వీణానాదం అలరించింది. త్యాగరాజ స్వామి ఆరాధన జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను పలు అభినందించారు.



## హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వెరియంట్ రియల్ట్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆడుసుమల్లి కిషోర్ ఆధ్వర్యంలో ముండ్లమూరులో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు హెూరా హెూరిగా సాగాయి. ప్రస్తుతం నేటికీ 60 జట్లు రిజిస్టర్ చేసుకున్నాయి. ఆదివారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు ఉత్త కంఠంగా జరిగాయి. వీరాయపాలెం, దర్శి జట్లు పోటీ పడగా విరాయ పాలెం జట్టు విజయం సాధించింది. వేంపాడు, వేముల జట్టులు పోటీ పడగా వేంపాడు జట్టు జయ కేతనం యాగరావేసింది. తెల్లపాడు, తుమ్మెదల పాడు జట్లు పోటీ పడగా తుమ్మెదల పాడును విజయం వరించింది. అద్దంకి దర్శి జట్లు పోటీ పడగా దర్శి జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులను నిర్వాహకులు పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులకు వసతిని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇతర వివరాలకు 8919875045 నెంబర్ సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## శ్రీమాతా మహాదేవిగా అమ్మవారి అలంకారం



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో గత ఐదు రోజులుగా జరుగుచున్న శ్రీ అమ్మవారి వారి వార్షిక మహోత్సవములు ఆదివారం భక్తుల సద్ది నివే దనలు, పొంగళ్లతో మొక్కుబ డులతో విజయవం తంగా పూర్తయినవి. శ్రీ అమ్మవారికి శ్రీమాతా మహా దేవిగా విశిష్ట అలంకారం జరుపబడినది. ఈ ఐదు రోజులపాటు ఒక్కొక్క రోజు విశిష్ట అలంకారములు, 6 గ్రామాలలో గ్రామోత్సవములు ఆధ్యాత్మిక కార్యక్రమములు నాలుగవ రోజు పసిడి ఆభరణముల శోభాయాత్ర వివిధ ప్రజాప్రతినిధులు అనేక అనేకమంది అధికారులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులు పాటు ఆలయానికి అవసరమైన అన్ని విధముల బందోబస్తు సేవలు అందించిన చందోలు ఎస్సై ఎం శివకుమార్ యాదవ్, వారి సిబ్బంది సేవలు ప్రశంసనీయం. వీరితోపాటు వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, డిప్యూటేషన్ సిబ్బంది, ఇతర గ్రామముల నుండి వచ్చిన సేవా కార్యకర్తలు చేసిన సేవలు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా చేయటంలో సఫలం చెందారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సోదరులకు అధికారులకు పోలీసు వారికి దేవాదాయ శాఖ వారికి, సేవా వాలంటీర్స్ కి ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ నరసింహమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 5 మే 2025



# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే ముత్తుముల



కొమరోలు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోయినప్పుడే ప్రభుత్వం పనితీరు ప్రజలకు అర్థమవుతుందని స్థానిక ఎమ్మెల్యే సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డిలు ఆదివారం నిర్వహించిన కొమరోలు మండల తెదేపా కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా నోచుకోని రోడ్లకు మహర్దశ వచ్చిందని, అలాగే ఆరోగ్యం బాగా లేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం, బీసీ కార్పొరేషన్ లోన్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, కుట్టుమిషన్ల పంపిణీ, ఒకటో తేదీ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ, గృహాలు లేని వారికి పక్కా గృహాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుంటే, కార్యకర్తలుగా మనము వాటిని ప్రజల్లేకి తీసుకుపోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలియజేశారు. కావున తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అందరూ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లేకి తీసుకుపోవడం, కుటుంబ సాధికారసారదులు, మండల స్థాయి నుండి బూతు స్థాయి వరకు కార్యకర్తలంతా సమిష్టిగా, చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, మండల స్థాయి నాయకులు, గ్రామపంచాయతీ నుండి వచ్చిన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దు వెంకట సుబ్బారావుకు స్వర్ణనంది జాతీయ పురస్కారం




## పలువురు ప్రముఖుల ప్రశంసలు

పంగులూరు, మేజర్‌న్యూస్: సామాజిక రంగం, సేవారంగంలో విశేష కృషి చేస్తున్న, విశేష సేవలు అందిస్తున్న శ్రీ విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ వ్యవ స్థాపక చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ మరియు మాచవరం సేవా ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన స్వర్ణ నంది జాతీయ పురస్కారంను సిద్దు వెంకట సుబ్బారావుకు అందజేశారు. హైదరాబాదులోని త్యాగరాజ గాన సుధా భవనంలో ఏర్పాటుచేసిన జాతీయ పురస్కారాల కార్యక్రమంలో మాచవరం సేవా ఫౌండేషన్ చైర్మన్ గౌరీ శంకర్, ఆధ్యాత్మిక గురువు దైవజ్ఞ శర్మ, సాహితీవేత్త సురేపల్లి విజయ, న్యూమరాలజిస్ట్ ముదికొండ గోపికృష్ణ పలువురు ప్రముఖులు సిద్దు సుబ్బారావుకు శాలువాతో ఘనంగా సత్కరించి స్వర్ణనందిని బహుకరించారు. స్వర్ణ నంది జాతీయ పురస్కారం అందజేశారు. సిద్ది సుబ్బారావు చేస్తున్న సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు. గతంలో జాతీయస్థాయిలో ఢిల్లీలో దారుశిల్పి విశ్వకర్మ అవార్డును రెండు తెలుగు రాష్ట్రాలలో సాధించిన ఏకైక వ్యక్తిగా సిద్దు వెంకట సుబ్బారావు ప్రఖ్యాతి చెందారు. సుబ్బారావుకు స్వర్ణ నంది పురస్కారం అందుకోవడం పట్ల ముప్పవరం గ్రామస్తులు, జెపంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘియులు అందరూ హర్షం వ్యక్తం చేసారు.

# కాపు ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




ఒంగోలు, మేజర్‌న్యూస్: కాపు ఉద్యోగులతోపాటు విద్యార్థులకు, విశ్రాంత ఉద్యోగులకు తోడ్పాటుగా ఉండేందుకే 2014లో కాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని సుదీర్ఘకాలం పనిచేసిన తర్వాత కొన్ని అనివార్య కారణాలతో సంఘం కార్యకలాపాలు కొంత వెనకబడ్డాయని తిరిగి పునరావృతం చేసేందుకు సంఘ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు నూతన కమిటీని ఎంపిక చేయటం జరిగిందని కాపు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సంఘం ఏ సంఘాలకు కాని, కులాలకు వ్యతిరేకం కాదని, ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేదని కేవలం కాపు ఉద్యోగులు, విద్యార్థులు, కాపు సంఘస్తులకు తోడ్పాటుగా ఉండేందుకే సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కాపు కల్యాణ మండపంలో కాపు ఎంప్లాయిస్ కన్వీనర్ వీరప్రతాప్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యకలాపాలు నిర్వహించేందుకు నూతన కమిటీని ఎంపిక చేసుకోవటం జరిగింది. నూతన కమిటీని ఏపి కమర్షియల్ టాక్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ కొప్పోలు సుధాకర్ ప్రకటించారు. నూతన కార్యవర్గానికి ఏపి విద్యుత్ సర్వీసెస్ జనరల్ సెక్రటరీ తంగా సాంబశివరావు ఏపి స్టేట్ మెడి కల్ ఎంప్లాయిస్ జాయింట్ సెక్రెటరీ వరదా కృష్ణారావు, సంఘం వ్యవస్థాప కులు జేష్ఠ వరప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నారిశెట్టి రామ మోహన రావుల మద్దతు తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొల్లా సుఖదేవ్, సుంకర తిరుమల నాయుడు, ట్రెజరర్‌గా పెద్దిశెట్టి సుబ్బారావును, వైస్ ప్రెసిడెంట్లగా సిరిగిరి రామచంద్ర, వాసాల ప్రసన్నకుమార్, సిరిగిరి శ్రీనివాసరావు, జి.ఆంజనేయులు, సాదు నరసింహా రావు, జాయింట్ సెక్రెటరీలగా బ్రహ్మయ్య నాయుడు, సోమశేఖర్, నిశంకం బ్రహ్మయ్య, రమేష్‌లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధిగా పసుపులేటి అనురాధ ఎన్నికచేశారు. అడ్వైజరీ కమిటీలో చిట్టెం వెంకటేశ్వర్లు, పసుపులేటి మారుతి ప్రసాద్, దండే వెంకటేశ్వరరావు, కొల్లా హనుమంతరావులను ఎంపిక చేసినట్లు నిర్వహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాపు రాక్స్ ప్రకాశం అడ్మిన్ రామ మోహన రావు, వివిధ కాపు ఉద్యోగ ఉపాధ్య సంఘాలు, కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్, కాపు నాయకులు జిల్లా నలుమూలల నుండి విచ్చేసి కమిటీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేసి, నూతన కమిటీకి అభినందనలు తెలియచేశారు.

# ప్రాంగణ ఎంపికలలో 97 మంది శ్రీహర్షిణి విద్యార్థులు ఎంపిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం TATA Company, ACE ACADEMY వారి ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో TATA IT COMPANYలో 3 లక్షల ప్యాకేజీతో మొత్తం 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. TATA NON ITలో 2.3 లక్షల ప్యాకేజీతో 48మంది ఎంపికయ్యారు. ACE ACADEMYలో 2.4లక్షల ప్యాకేజీతో 19మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కందులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



కనిగిరి, మేజర్‌న్యూస్: రైతులు తమ కందులను ప్రభుత్వ నిర్ధేశించిన మద్దతు ధరకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కనిగిరి మండలం తాళ్లూరు గ్రామంలోని కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రైతులు సులభంగా తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి విక్రయించవచ్చని చెప్పారు. కేంద్రాల ద్వారా పంటలు వేగంగా విక్రయించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రాప్ పద్ధతిలో వచ్చే సమస్యల కారణంగా రైతులు పండించిన పంటను విక్రయించలేక ఇబ్బందులు పడుతున్నట్టు రైతులు తెలియజేశారు. నిబంధనలు సడలించి పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా కృషి చేయాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు, సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్ పులిమాల్యాద్రి బ్రదర్స్ చెన్నై నగరంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశం వేడుకల సందర్భంగా ఆదివారం జరిగిన సత్యనారాయణస్వామి పూజల్లో సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి నాయకులు మన్నేపల్లి రవికుమార్, తిరుమలశెట్టి కిరణ్, బోయినరాయుడు పలువురు అభిమానులు పాల్గొని నూతన గృహప్రవేశం సందర్భంగా పులి బ్రదర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నారకొండలో భక్తుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి సమీపంలోని నారాయణస్వామి తపస్సు చేసిన ప్రాంతమైన నారకొండలోని శ్రీధ్యాననారా యణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామికి ఉదయం దేవస్థానం నిర్వాహకులు పాశంపెద్దక్క ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా సమీపంలోని నాగేంద్రస్వామి పుట్టవద్దకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పుట్టచుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం నిర్వాహకులు దాతల సహకారంతో భక్తులకు బోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాశం పెద్దక్క, తోట రామయ్య, పులి రామిరెడ్డి, పలువురు సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రముఖ రియల్టర్, మండల టిడిపి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, పలువురు నాయకులు అన్నారు.ఆదివారం మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన ఎస్టీకుటుంబాలకు చెందిన సుమారు 70మందికి జనన ధ్రువీకరణ పత్రాలు లేక ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు అర్హత లేకపోవడంతో నల్లమడుగుల సచివాలయం పరిధిలో అని కాళ్లపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్ యం పి వైద్యులు,టిడిపి నాయకులు షేక్ అక్బర్, నల్లమడుగుల టిడిపి అధ్యక్షుడు గుర్రంవెంకటేశ్వర్లు, పలువురు నాయకులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్



ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య ద్వారా తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సంభదిత అధికారులతో మాట్లాడి సుమారు 70మందికి జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించారు.

ఈసందర్భంగా ఆదివారం నల్లమడుగుల గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, గ్రామానికి చెందిన ప్రముఖ రియల్టర్, టిడిపి నాయ కులు శ్రీరామ్ శ్రీనివాసులు, పలువురు మండల, స్థానిక నాయకులు లబ్ధిదారులకు జనన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వెంగయ్య, ప్రముఖ టిడిపి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,మండల నాయకులు యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి,షేక్ అక్బర్, గుర్రం వెంకటేశ్వర్లు,షేక్ రహిమాన్(మీసేవ)మోహనరావు, సూరిపోగు కొండయ్య,షేక్ ఖాజావలి, గుర్రం నాగేశ్వరరావు, ఫరూక్, మున్నా, వెంకటకొండయ్య, ప్రసాద్, కె.తిరిపాలు, లబ్ధిదారులు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయాన్ని విద్యార్థినీ విద్యార్థులు సభ్యులు చేసుకోని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు తెలిపారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులు గ్రంథాలయం చేరుకుని గ్రంథాలయంలోని దినపత్రికలు, చరిత్ర గ్రంథాలు, కథల పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లు ఆయన తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థులు ఎండలకు తిరగకుండా, టీవీ, సెల్ ఫోన్లు చూసి సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి గ్రంథాలయంలోని అనేకమైన పుస్తకాలను చదువుకొని జ్ఞానము కలిగి ఉండుటకు తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపించవలసి నదిగా గ్రంథాలయ నిర్వాహకులు వర్ధన్ రాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఆధార్ మొబైల్ క్యాంపులు

నగరం, మేజర్ న్యూస్ : స్థానిక మండలంలో 0-6 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదుకు ఆధార్ మొబైల్ క్యాంపు ఈ నెల 5-7 మరియు 12-15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సూపర్‌వైజర్, టీచర్ల సహకారంతో నిర్వహించే ఆధార్ మొబైల్ క్యాంపులో ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు గ్రామాల్లోని ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీన అద్దంకివారిపాలెం, ఈదుపల్లి, 6న ధూళిపూడి సౌత్, మీసాలవారిపాలెం, 7న కొలగానివారిపాలెం, సిరిపూడి, 8న పమిడిమర్రు, పెదమట్లపూడి గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తారన్నారు. 12న చిరకాలవారిపాలెం, సజ్జావారిపాలెం, 13న ఏలేటిపాలెం, మంత్రిపాలెం, 14న బోరమాదిగపల్లి, పెదపల్లి-గొల్లపాలెం, 15న నగరం, పెదపల్లి గ్రామాల్లో మొబైల్ క్యాంపులు నిర్వహిస్తారని శ్రీనివాసరావు తెలిపారు.

## టిడిపికి దిశ, నిర్దేశకులు కార్యకర్తలే



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి దిశ, నిర్దేశకులు కార్యకర్తలేనని, కార్యకర్తలే అభీష్టమే టిడిపికి శిరోధర్యం అని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్అన్నారు. డాక్టర్ సాగర్ ఆధ్వర్యంలోఆదివారం దర్శిలోని 19వ వార్డ్ టిడిపి అధ్యక్షులుగా కోరే రంగారావు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభానిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ కార్యకర్తలు అభివృద్ధికి, సంక్షేమానికి టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు మంత్రి నారా లోకేష్ పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వార్డు టిడిపి కమిటీ ఎప్పటికప్పుడు వార్డులోని ప్రజలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ 19వ వార్డ్ కౌన్సిలర్ దారం నాగవేణి - సుబ్బారావు, టిడిపి నాయకులు దారం కొండ, తిరుమల వెంకటేశ్వర్లు , టౌన్ టిడిపి అధ్యక్షులు వాసు, ఉల్లి పిచ్చయ్య, కోరే మని, షేక్ మస్తాన్ వలి తదితరలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన నేషనల్ ఎలిజిబులిటీ అండ్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను (నీట్ యు.జి. 2025) పరీక్షలను ఆదివారం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడీలు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరుపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేటి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. భద్రతా ఏర్పాట్ల వలయంలో పరీక్షలను కట్టుతిట్టంగా నిర్వహించామని చెప్పారు. ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పలువురుని పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్





దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పలువురిని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదివారం పరామర్శించారు. మండలంలోని, దేవరం గ్రామంలో గాజుల కోటమ్మ ఇటీవల హార్ట్ ఎటాక్‌తో మృతి చందగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గ్రామానికి వెళ్లి మృతి చెందిన గాజుల కోటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గ్రామంలో బైపాస్ సర్జరీ చేపించుకున్న అటికల శ్రీనుని, మోకాలు ఆపరేషన్ చేపించుకున్న పోకూరి అంకమ్మని, బైక్ ఆక్సిడెంట్ కారణంగా కాలుకి గాయమైనగోగిరెడ్డి వెంకటరెడ్డిని డాక్టర్ లలిత్ సాగర్ పరామర్శించారు. పరామర్శించిన కుటుంబాల కు ఆర్థిక సహాయంను డాక్టర్ లలిత్ అందచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి మండల టిడిపి నాయకులు సానె సుబ్బయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న), క్లస్టర్ఇంచార్జ్ అంకయ్య, గణపతి, రమణయ్య, రంగారావు, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అకాల వర్షానికి భట్టిప్రోలు మండలంలోని పలు ప్రాంతాలలో భారీ చెట్లు నేలకొరిగి,వాణిజ్య పంటలు నేల మట్టమై విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై అనుకోని రీతిలో గాలి,వాన బీభత్సం సృష్టించింది.ఈ నేపథ్యంలో వెల్లటూరు-బాపట్ల రహదారి మార్గంలో భారీ చెట్లు నేలకొరిగాయి,కృష్ణా నది పరివాహక లంక గ్రామాలలోని వాణిజ్య పంటలైన అరటి తదితర పంటలు నేలమట్టమయ్యాయి.పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడి వినియోగ దారులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు.రహదారి మార్గంలో చెట్లు పడిపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులను చవిచూడవలసి వచ్చింది. ఆర్టీసీ బస్సులు ఈ మార్గంలో సంచరించలేదు. గుంటూరు నుండి రేపల్లె కు వెళ్ళు రైలు బండ్లు ఆదివారం ఉదయం నుండి రద్దు చేయడంతో ప్రయాణికులు బస్సులను నమ్ముకున్నారు. గాలి వాన బీభత్సంతో చెట్లు పడిపోవటంతో ఆర్టిసి బస్సులు కూడా రాకపోకలకు ఇబ్బం దులు ఏర్పడ్డాయి. దీంతో ఎక్కడి ప్రయాణికులు అక్కడే నిలువవలసి వచ్చింది.రహదారి మార్గాన్ని చక్కదిద్దేందుకు భట్టిప్రోలు ఎస్ఐ.ఎం శివయ్య, భట్టిప్రోలు సర్పంచ్ ధారా రవికిరణ్మ యిచెన్న య్య, కార్యదర్శి కోట శ్రీనివాసరావు, భట్టిప్రోలు విఆర్ఓ కాళీకృష్ణ లు రహదారి మార్గాన్ని క్లీన్ చేసేందుకు విద్యుత్ రంపాలను వినియోగించే వ్యక్తులను రంగంలోనికి దింపి చెట్లను నరికించి,జెసిబిల ద్వారా చెట్లను ప్రక్కకు నెట్టించి రహదారి మార్గాన్ని యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయడం జరిగింది. విద్యుత్ వైర్లను ఒరిగిన విద్యుత్ స్తంభాలను విద్యుత్ సిబ్బంది సహకారంతో యుద్ధప్రా తిపదికన మరమ్మత్తులు చేయించారు. ఈ మేరకు వాహన చోదకులు, ప్రయా ణీకులు, ప్రజలు అధికారుల చొరవను అభినందించారు.







## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

### - ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పేరాల జక్కావారి వీధిలో శనివారం విద్యుత్ షాకుకు గురై మృత్యువాత పడిన విజయనగర్ కాలనీకి చెందిన సునీల్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. చీరాల ఏరియా హాస్పిటల్ సునీల్ మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఘటన జరిగిన తీరుపై వివరాలు సేకరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని బాధ్యత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సందర్భంగా కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సాయం ఎమ్మెల్యే అందజేశారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, దళిత బహుజన పార్టీ జిల్లా ప్రతినిధి షేక్ జిలాని, లక్ష్మీ నరసయ్య భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లెమన్ స్పూన్ పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులతో జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి అనంతరం లెమన్-స్పూన్ పోటీలు నిర్వహించారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో పిల్లలకు కూల్ డ్రింక్ అందజేశారు. పిల్లలను గ్రంథాలయానికి పం పిస్తున్న తల్లిదండ్రులకు గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. 10మంది విద్యార్థులు సభ్యత్వం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## పిడుగుపాటుకు యువకుడి మృతి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కృష్ణాజిల్లా క్రోసూరు నుండి బాపట్ల జిల్లా కొల్లూరు మండలం గాజుల్లంక నది దాటే క్రమంలో కృష్ణానది మార్గంలో బైక్ పై వస్తుండగా గాజుల్లంక దగ్గర ఆదివారం మధ్యాహ్నం పిడుగు పడి వ్యక్తి మృతి ఇంకొక వ్యక్తికి గాయాలయ్యాయి.మృతుడు మాతంగి సుప్రదీప్ (23) వెల్డింగ్ పని చేస్తూ ఉంటాడు. పోగోలు అనిల్ కుమార్ (29)కు స్వల్ప గాయాలు కొల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కు 108 సిబ్బంది తరలించారు. కృష్ణానది దాటే క్రమంలో గాలులు వర్షం పడుతూ ఉండటంతో ఇద్దరు బైకు పై వస్తుండగా పిడుగు పడి ఘటన చోటు చేసుకుంది.

# సార్వత్రిక సమ్మె జయప్రదంతోనే కార్మిక చట్టాలను నిలబెట్టుకోగలం: సిఐటియు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయటం ద్వారానే కార్మిక చట్టాలను నిలబెట్టుకోగలమని ఆ దృష్టితో సిఐటియు అనుబంధ సంఘాలు కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కోరారు. ఆదివారం చీమకుర్తి సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని కార్పోరేట్ కంపెనీలకు అప్పగించే పనిలో వేగంగా పావులు కదుపుతుందన్నారు.కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్‌లు అమలు కు రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందని వాటి ప్రయత్నాలను సమ్మె ధ్వారా తిప్పికొట్టాలని చెప్పారు. దేశంలో మత ఉన్మాదంను రెచ్చగొట్టి, ఉగ్రవాదంను చూపి కార్మిక వర్గాన్ని ఐక్యపోరాటాలను ఐక్యతను దెబ్బకొట్టే చర్యలు చేపడుతుందని కార్మికవర్గం చైతన్యంతో ఈ దుష్టపన్నాగాన్ని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేసారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచటం, పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రకల్ ధరలు పెంచటం మరోపక్క కార్మికుల వేతనాలు పెంచకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ విధానాలు ఈ సమ్మె ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమ్మె సందేశం జిల్లాలోని ప్రతికార్మికునికి చేరవేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్ మాట్లాడుతూ కార్మికవర్గం రోజవారీ సమస్యలపై తీవ్ర ఆంధోళన చెందుతున్నారు. వీరిని ఈ సమ్మె సంధర్భంగా అందరినీ భాగస్వామ్యం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు గత ఐదురోజుల నుండి సమ్మె చేస్తున్న విలేజ్ క్లినిక్ లలో పనిచేస్తున్న (యంపిహెచ్‌పి) సిహెచ్ఒల పోరాటానికి సిఐటియు జిల్లా కమిటీ మద్దతు ఇవ్వాలని తీర్మానం ప్రవేశ పెట్టారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కారం చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. జిల్లా ఆఫీస్ బేరర్లు పి.కల్పన, పి ఆంజనేయులు, బంకా సుబ్బారావు, పారాశ్రీనివాసరావు,టి మహేష్, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఈదర అన్నపూర్ణ, ఇవి రాఘవమ్మ, మాల్యాద్రి పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఆలూరి కంటి వైద్యశాల నందు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూష స్పందన లభించింది. ఒంగోలు రాయల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు మన్యం నాగ సుధామణి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 250 మందిని పరీక్షించి అందులో 110 మందికి ఆపరేషన్లు అవసరమని తేల్చారు. మిగతా వారిలో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సగ్ర చికిత్స అవసరమైన వారికి తమ సొంత వాహనాలలో ఒంగోలులోని తమ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి ఇళ్ల వద్దకు చేర్పించడం జరుగుతుందని డాక్టర్ నాగ సుధామణి చెప్పారు. కార్యక్రమంలో ఆలూరి కంటి వైద్యశాల డాక్టర్ పి ఖాజావలి, రాయల్ కంటి ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల అవగాహన సదస్సు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక అభిలాష ఫంక్షన్ హాల్లో గ్రామీణ వైద్యుల అవగాహన సదస్సు మరియు తిరుపతి వారి ఆయుర్వేద అవేర్నెస్ జరిగినయి. ఈ సదస్సులో కేవ సంస్థ వారు ఆయుర్వేద ప్రొడక్ట్స్ గురించి వివరించి, నేడు ఆయుర్వేద వైద్యం మనకు చెడు ప్రభావాలను చూపదని, వ్యాధిని శాశ్వతంగా నివారిస్తుంది, వారి వద్ద అనేక రకాల వ్యాధులకు నాణ్యమైన ఔషధాలు కలవని, వాటిని రోగులకు నిస్సంకోచంగా వాడవచ్చు అన్నారు. గ్రామీణ వైద్యుల జిల్లా ప్రెసిడెంట్ ఎస్.కె. ఇమాం సాహెబ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులందరూ సమైక్య భావంతో కలిసి మెలసి ఉండాలి అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం నుండి అందుబాటులో ఉన్న ప్రతి సౌకర్యం అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక కళాకారుడు గుర్రాల విజయ భాస్కర్ గ్రామీణ వైద్యులు సాధక బాధలను తెలియజేసే చిత్ర గీతం విడుదల చేశారు. అందులోనే గీత దర్శకుడు ఎస్ఎం బాషా నియోజకవర్గ అధ్యక్షుడు వరప్రసాద్ పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులను శాలువాతో సన్మానించారు.

## బీసీ సంక్షేమ సంఘ మండల అధ్యక్షులుగా కందుకూరి మల్లికార్జునరావు



పంగులూరు, మేజర్‌న్యూస్: జై పంగులూరు మండల బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా కందుకూరి మల్లికార్జున రావు ఎంపికయ్యారు. ఆదివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు చేబ్రోలు రవిచంద్ర నియామక పత్రాలను మల్లికార్జున కు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు రవిచంద్ర మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. మండల అధ్యక్షులు మల్లికార్జున రావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలు పర్యటించి బీసీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు అధికారులు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మండల అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కేశన్న శంకర్‌రావు, జిల్లా అధ్యక్షులు బాపట్ల రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు రవిచంద్ర కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు రావూరి శ్రీనివాసరావు పీర్ సాహెబ్, సాంబ శివరావు, చంటి, కొత్త నాగేశ్వరరావు సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి పీరు పాల్గొన్నారు

## ఉచిత సున్తీ కార్యక్రమానికి విశేష స్పందన

కనిగిరి, మేజర్‌న్యూస్: కెఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఆదివారం కనిగిరి పట్టణం, పరిసర ప్రాంతంలోని పేద ముస్లిం చిన్నారులకు ఉచిత సున్తి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి 103 మందికి సున్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కెఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 18 సంవత్సరాల నుండి సున్తి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ముస్లింలు పిల్లలకు సున్తీ చేయించడానికి ఖర్చుతో కూడిన కార్యక్రమం కాబట్టి వారికి ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా ఉండటానికి ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు రాజకీయ నాయకులు అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సున్తీ చేయించుకున్న చిన్నారి తల్లిదండ్రులు కెఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



## నాయీ బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: వేల రూపాయలు తీసుకుంటూ సరైన వధూవరులను సుముకూర్చలేని రోజులలో నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా వేల మంది జంటలను ఒక్కటి చేయటం జాతికే గర్వకారణం అని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం అన్నారు. ఒంగోలు నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ ఐదవ పరిచయ వేదిక సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు ఆరు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి ఇక్కడ వివాహ పరిచయ వేదిక ద్వారా వధూవరులు తమ బయోడేటాలను అందించి ఒక్కటి కావడం చేసే కృషికి అభినందనీయమని అన్నారు. గత నాలుగు సార్లు జరిగిన వివాహ పరిచయ వేదిక ద్వారా సుమారుగా మూడువేల మందికి పైగా నాయి బ్రాహ్మణ కుటుంబాలలో జంటలు ఒకటయ్యారని ఐదు వివాహ పరిచయవేదిక కూడా సుమారు 1000 మంది వధూవరులకు సంబంధించిన బయోడేటాలు రావటం చాలా సంతోషమని తెలిపారు. ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం గణపతి దేవస్థానం ఈవో పెంచుల కిషోర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాల గురుస్వామి, డాక్టర్ వెంకటరమణ కే వీరాంజనేయులు, నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కన్వీనర్ రాఘవ, పోతకమూరి మధుబాబు, గుంటూరు ఆదియ, గుంటూరు రాంబాబు, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, నిడమానూరు రమేష్ అన్నవరపు వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: పిడుగు పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని ఈదుమూడి గ్రామంలో జరిగింది. స్దానికుల వివరాల మేరకు ఈదుమూడి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన గొర్రెల కాపరి కొండేపి నాగమల్లేశ్వరరావు(40) రోజులాగే ఆదివారం కూడ తన గొర్రెలను తోలుకొని పొలానికి వెళ్ళాడు. దాంతో ఒక్కసారిగా వాతావరణం మార్పుచెంది వర్షంతో పాడు పిడుగు పటడంతో నాగమల్లేశ్వరరావు అక్కడిక్కడే మృతి చెందారు సమాచారం తెలుసుకున్న సచివాలయ సిబ్బంది సంఘటనా స్దలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలతో పాటు వృద్దాప్య తల్లిదండ్రులు ఉన్నారు. కుటుంబ జీవనాదారమైన మల్లేశ్వ రావు మృతి చెందడంతో మేము ఎట్లా బ్రతకాలని బోరున విలపించండంతో చూపరులను కంట తడి పెట్టించింది.



## 27 మంది బాలురకు ఉచిత ఒడుగులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలుకు చెందిన అబ్దుల్ రహీం మౌలానా మరియు షాహిన్ గ్రానైట్స్ అధినేత ఎస్ ఏ అజీమ్, డాక్టర్ షమీంల ఆధ్వర్యంలో 27 మంది ముస్లిం బాలురకు ఒడుగులు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక షాది ఖానా లో ముస్లిం యూత్ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షాహిన్ గ్రానైట్ అధినేత ఎస్ ఏ అజీమ్ పాల్గొని మాట్లాడుతూ పేద ముస్లిం బాలురకు ఉచితంగా ఓడుగుల సేవ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 27 మంది ముస్లిం బాలురకు ఓడుగులు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా అనీఫ్, ముస్లిం యూత్ అధ్యక్షుడు ఎస్కె రఫీ, మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు ఎస్ కె అహ్మద్ భాష, ముస్లిం యూత్ నాయకులు ఎస్.కె గౌస్ మొహిద్దిన్, కాజా, జిలాని, కరీముల్లా, వసీబ్, మహబూబ్ బాషా, రఫీ పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలకు ఆదివారం రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంకమ్మ తల్లి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలంటూ ఆయన కోరారు వీరి వెంట మండల టిడిపి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఎన్.సోమయ్య, ఆరికట్ల రమణయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుజాత



కనిగిరి, మేజర్‌న్యూస్: వైఎస్సార్ సిపి రాష్ట్ర అంగన్వాడీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా కనిగిరి పట్టణానికి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ తమ్మనేని సుజాత ను నియమిస్తూ వైసీపి కేంద్ర కార్యాలయం ప్రకటించింది. తమ్మనేని సుజాత గతంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సిపి మహిళా అధ్యక్షురాలుగా పని చేశారు. ఈ సందర్భంగా తమ్మనేని సుజాత మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను రాష్ట్ర అంగన్వాడీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'మన్నం దంపతుల'కు డాక్టర్ మద్దాళి సత్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏఎంసీ చైర్ పర్సన్ మన్నం రాజేశ్వరి, మన్నం ప్రసాదు దంపతులను శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవ రావు ఘనంగా సత్కరించారు. చీమకుర్తి పట్టణంలోని మన్నం ప్రసాద్ స్వగృహంలో మన్నం ప్రసాదు దంపతులను డాక్టర్ మద్దాళి మాధవరావు మర్యాదపూర్వకంగా కలసి ఎస్పీ బాలసుబ్రమణ్యం మెమోంట్ ను అందజేసి, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్య విగ్రహ ఆవిష్కరణ విజయ వంతంనకు కృషి చేసిన మన్నం ప్రసాదును డాక్టర్ మద్దాళి మాధవరావు సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ 2015లో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, 2025లో ఘంటసాల విగ్రహం పక్కనే స్వర్గీయ ఎస్పీ బాలు విగ్రహం ను దాతల సహాయ సహకారాలతో ఈ రెండు విగ్రహాలను చీమకుర్తిలో ఏర్పాటు చేయడం కళాభిమానం పట్ల ఉన్న మక్కువే అన్నారు.

# నడకతోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం

### రంగారాయుడు చెరువుకట్టపై శ్రీరామ్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రంగారాయుడు చెరువు కట్టపై ఆదివారం ఉదయం నిర్వహించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వాకర్లు మొత్తం ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికి ఉచితంగా బిపి, షుగర్, హెచ్‌బి పల్స్కాక్షి మీటర్ పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా నిర్వహించారు. ప్రముఖ జనరల్ మెడిసిన్, దయాబెటాలజిస్ట్ డాక్టర్ సానల ధీరజ్ బాబుచే తగిన వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్ మీద ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ప్రతినెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అన్ని మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు ఉచితంగా ఓపి, బిపి షుగర్, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, యూరిక్ ఆసిడ్ ,పాదాల నరాల స్పర్శ పరీక్ష ఉచితంగా చేయబడును అని తెలియజేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పోలు సామిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రోన్ కెమెరా పనితీరును వివరిస్తున్న ఎస్ఐ నాగరాజు

కొమరోలు, మేజర్‌న్యూస్: డ్రోన్ కెమెరా ద్వారా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసి ఉక్కు పాదం మోపనున్నట్లు ఆదివారం నాడు డ్రోన్ కెమెరా పనితీరును స్థానిక ఎస్సై జె.నాగరాజు కొమరోలు ప్రధాన రహదారి ఆంజనేయ దేవాలయ కూడలి వద్ద వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముందుగా డ్రోన్ కెమెరాను పైకి ఎగురవేసి వాటి ద్వారా చిత్రీకరించిన ఫోటోలను ప్రజలకు చూపిస్తూ, ఈ డ్రోన్ కెమెరాను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్పీ దామోదర్ సూచనలతో స్థానిక ఎన్నారై ముత్యాల రామ్ రెడ్డి సహకారంతో కొమరోలుకు డ్రోన్ కెమెరా ఏర్పాటుచేయడం జరిగిందని, అయితే దీనిని వినియోగించడం ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకోవడం, నాటు సారా కాయడం,పేకాట ఆడటం, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, ట్రాఫిక్కు అంతరాయం కలిగించటం, రోడ్లపై మద్యం సేవించడం, అతివేగంగా వాహనాలు నడపటం ఇలా చట్ట వ్యతిరేకమైన ఇతరులకు హాని కలిగించే విధంగా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించిన ఫోటోలను ఆధారంగా చేసుకుని అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా చూడటం, అందుకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, జరిమానా విధించటం, శిక్షించడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న ప్రజలు కూడా అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎక్కడా జరుగుతున్నట్లు ఉన్నట్లు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.



## ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం టెక్ మహీంద్రా, ఎసెంచర్ అండ్ విచ్ సిఎల్ కంపెనీలు ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు షరీఫ్ ఆర్య, దయా స్వరూప్ పాండే, మనోహర్ కంపెనీ ప్రతినిధులుగా పాల్గొన్నారు. టెక్ మహీంద్రాకు 18 మంది విద్యార్థులు, ఎసెంచర్ కంపెనీకి3 విద్యార్థులు హెచ్‌సిఎల్ కంపెనీకి నలుగురు విద్యార్థులు ఆకర్షణీయమైన వేతనంతో ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షం షీర్ అలీ బేగ్, కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ ఆలీ బేగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, సిఎస్ఈ డిపార్ట్మెంట్ హెచ్ఓడి షేక్ మహమ్మద్ రఫీ, హ్యుమానిటీస్అండ్ సైన్సెస్ హెచ్ఓడి రమాదేవి, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.




## ఘనంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కేశవ స్వామి పేట జకరయ్య హాస్పటల్రోడ్డులో భగీరథ మహర్షి విగ్రహం వద్ద ఆదివారం జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు జూటూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జూటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సగర ఉప్పర కులస్తులు నిరుపేదలుగా ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే బిసి-డి గ్రూపు నుండి బిసి-ఏ గ్రూపులోనికి మార్చాలని కోరారు. సగర కులస్తులు ఎక్కువగా భావన నిర్మాణ కూలీలుగా ఉన్నారని తెలిపారు. వారికి 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం సగర సంఘ ప్రతినిధులు అల్పాహార ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి జలశ్రీ మురళీకృష్ణ, నగర సంఘ అధ్యక్షులు రెడ్డి పరమేశ్వరరావు, జిల్లా నాయకులు మిండాల వెంకట నారాయణ, 27వ డివిజన్ టిడిపి అధ్యక్షులుపప్పు శ్రీనివాసులు, దండూరి వెంకటేశ్వర్లు దండూరి శ్రీనివాసరావు, దుంపల వెంకటకృష్ణ, జూటూరి వెంకటదుర్గా, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మైదానప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

### మైదానప్రాంత గిరిజన సదస్సులో నేతలు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం మైదానప్రాంత గిరిజన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, బిఎస్సీ రాష్ట్ర సమన్వయకర్త, మాజీ డిజీపి జె.పూర్ణచంద్రరావు, మరో సమన్వయకర్త బక్కా పరంజ్యోతి హాజరై మాట్లాడారు. ముందుగా మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనులకు అన్నీ రంగాల్లో అవకాశం దక్కడం లేదన్నారు. రాయలసీమ, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లోని మైదాన ప్రాంతంలో ఎస్టీలకు అస్సలు ఎస్టీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలకు సర్దేస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ యానాదులు, ఎరుకులు, సుగాలీలు చెంచులు కమ్మర్లు తదితరులుంటారు. పూర్ణచంద్రరావు త్వరలో జరగనున్న నియోజకవర్గాల పునర్విభజనలోనైనా మైదాన ప్రాంత గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. బిఎస్పీ రాష్ట్ర సమన్వయకర్త బక్కా పరంజ్యోతి మాట్లాడుతూ గిరిజనులకు ఉపాధి కల్పన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం పెట్టాల్సిన ఖర్చు అస్సలు పెట్టడం లేదు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించేలా చేయాలంటే ఉద్యమించక తప్పేలా లేదు. అలాగే యానా దులు, ఎరుకలు, సుగాలీల్లాంటి మైదాన ప్రాంత గిరిజను లకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం లోని శ్రీ సీతారామ స్వామి వారి నిత్య భజన మందిరం నందు ఈనెల 5వ తేదీ నుండి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నట్టు ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు స్థానిక వేమా మల్లేశ్వరరావు, సెక్రెటరీ పబ్బిశెట్టి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు, శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి జయంతి మహోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నట్టు వారు వెల్లడించారు. 5వ తేదీన ఉదయం 9 గంటలకు కలశ స్థాపన, గణపతి పూజ, అభిషేకం లు, రాత్రి 7 గంటలకు గీతా పారాయణం, ఆరో తేదీన ఉదయం 9 గంటలకు,



అమ్మవారికి ప్రత్యేక పూజలు, సాయంత్రం ఏడు గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లక్ష మల్లెల పూజ, ఏడో తేదీన అమ్మవారి జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, కుంకుమ పూజలు జరగనున్నవి. వీటికి ప్రసాద దాతలుగా జి. నిరంజన్ బాబు, సిహెచ్ బ్రహ్మయ్య, కే రాఘవరావు, పాదర్తి సతీష్ కుమార్, మువ్వల వెంకటేశ్వర స్వామి లు వ్యవహరిస్తున్నారు. ఈనెల 7వ తేదీన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు సామూహిక కుంకుమ పూజలు జరగనున్నవి. 7వ తేదీ బుధవారం మధ్యాహ్నం సంతనూతలపాడు వాస్తవ్యులైన విజయవాడకు చెందిన శిఖాకొల్లి పాండురంగారావు, అనసూయ, వారి కుమారులు సుందరేశ్వర్, రాధాకృష్ణ లు ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదాన వేడుకలను ప్రతి ఏడాదిలో భాగంగా ఈ ఏడాది ఘనంగా నిర్వహించుచు న్నారు. ఈనెల 7వ తేదీన బుధవారం రాత్రి 6 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలచే గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపరాదు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు కంభం రోడ్డులోని అర్బన్ కాలనీ దగ్గర ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు.

## నియోజకవర్గ జనసేన పార్టీలో వింత పోగడ



బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జనసేన పార్టీ సమన్వయకర్త పొరపాట్లు చేస్తే జిల్లా అధ్యక్షుడు సరిదిద్దుతారు. కానీ బాపట్ల జిల్లాలో వింత పోగడ పోతున్న జిల్లా అధ్యక్షుడు. 2018 నుండి జనసేన పార్టీని అంటిపెట్టుకొని గత ప్రభుత్వంలో జనసేన విధివిధానాలను ప్రజ ల్లోకి తీసుకువెళ్లిన బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. కూటమి ప్రభుత్వంలో కూడా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుతో సమై క్యంగా నడుచుకుంటూ జనసేన పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ ఉన్న తరుణంలో వైసిపి పార్టీ నుం డి వలస వచ్చిన నూతన నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్న జిల్లా అధ్యక్షుడు. యాజలి గ్రామంలో అమ్మవారి తిరునా ళ్లకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గాద వెంక టేశ్వరరావు నియోజకవర్గంలో కార్యక్రమంలో పాల్గొంటూ సమన్యాయకర్తకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం పూర్తిచేసుకుని వెళ్లిన తరుణం. మరల మం డల అధ్యక్షుడు గొట్టిపాటి కృష్ణ వ్యక్తి గత కార్యక్రమానికి కూడా హాజరై సమన్వయకర్తకు సమా చారం అందిం చలేదు. మిగతా పార్టీలలో అలాంటి సం స్కృతి నియోజ కవర్గంలో కనపడుటలేదు. కూటమి ప్రభు త్వంలో జనసేన పార్టీ అధికారంలో ఉంది జిల్లా అధ్యక్షుడి వింత పోకడతో సమన్వయకర్తలు ఇబ్బంది పడుతున్నారు. వలస వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తుండ టంతో నిరుత్సాహపడుతున్నారు. దీనిపై పార్లమెంటరీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులు దృష్టికి తీసుకువెళ్లిన అవి ప్రైవే టు కార్యక్రమాలు అంటూ బదులిచ్చారు. ప్రైవేట్ కార్యక్ర మమైన జిల్లా అధ్యక్షుడు హాజరవుతున్నప్పుడు నియోజ కవర్గ సమన్వయకర్తకు సమాచారం ఇవ్వకపోవడం గ్రూపు రాజకీయాలకు తేరలేపినట్టు అవుతుందని ప్రజలు భావిస్తు న్నారు. పూర్వపు జనసేన నాయకులు రెండుగా విడిపోయి కార్యక్రమాలు చేస్తున్నారు. జనసైనికులు. ఎన్నికలకు ముందు అందరూ కలిసికట్టుగా పనిచేసే అధికారంలోకి రావడంతో విభజించి పాలించు అనే సూత్రాన్ని నియోజకవర్గంలో అమలు చేస్తున్నారు.

## ఫైర్ ఫైటర్స్ అమరవీరులకు ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: అంత ర్జాతీయ ఫైర్ ఫైటర్స్ దినోత్సవం ను పురస్కరించుకొని దరిశి లోని ఎన్నెస్పీ కాలనీలోని రాష్ట్ర విపత్తు నివారణ, అగ్నిమాపక శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఫైర్ ఫైటర్స్ అమరవీరులకు గౌరవ సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మోజెష్ మాట్లడుతుబ్రిటీష్ పాలకులనుండే అత్యంత ప్రాచుర్యం పొందిన ప్రతిష్టాత్మకమైన రక్షణశాఖాపరిధిలో వున్న అగ్నిమాపక విభాగంలో ఆనాటి గంటలబండి నుండి మొదలుకొని ఈనాటి ఫైరింజన్ వరకు అనేక చేర్పులు, మార్పులతో అధునాతన సాంకేతికను అందిపుచ్చుకొని, నేడు 'రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ' గా మారి దేశంలో అత్యంత కీలకమైన శాఖగా పేరుప్రఖ్యాతులుగఢించి, ప్రతి నిత్యమూ అత్యంత సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఫైర్ ఆఫీసర్ మోజేస్, రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్, మానవత స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి,ఏఐటీయూసీ నాయకులు హనుమంతరావు, ఆశా వర్కర్ సుశీలమ్మ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం



దర్శి, మేజర్‌న్యూస్: పుస్తక పఠనం విజ్ఞానం, వినోదం పెంపొడించుకోవచ్చునని రిసార్స్ పర్సన్ అన్నారు. శాఖా గ్రంధాలయం దర్శి నందు ఉచిత వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల చేత కథలు చెప్పించడం కథలు చెప్పటం జరిగినది. రిసోర్స్ పర్సన్ఆదివారం ఆర్ సుధాకర్, చెంచులింగం మాట్లాడుతూ పిల్లలు రోజు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానవంతులు కావాలని కోరారు. డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 20 విద్యార్థులుహాజరు అయ్యారని, సభ్యత్వము నమోదు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు యాక్టివిటీస్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు గ్రంథపాలకురాలు విజయకుమారి తెలిపారు.

## ఆధ్య హాస్పిటల్‌ను ప్రారంభించిన మూడికొండయ్య యాదవ్



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయ చెరువు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మూడికొండయ్య యాదవ్ గుంటూరు జిల్లా మంగళగిరి కుంచెనపల్లి బైపాస్ రహదారి సమీపంలో నూతనంగా ఆదివారం ఆధ్య హాస్పిటల్ ప్రారంభించారు. ఈసందర్భంగా జనసేన నాయకులు, అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబ శివరావు, పలువురు ప్రముఖులు పాల్గొని ప్రజలకు వైద్యసేవలు అందించడానికి అధునాతన సాంకేతికతతో నూతనంగా అధ్య హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమని అదేవి ధంగా ప్రముఖవైద్యులు అందుబాటులో ఉంచి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి మంచిపెరు పొంది అభివృద్ధి చెందాలని మూడికొండయ్య యాదవ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని వాటర్ స్టోరేజ్ ట్యాంక్






బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఉప్పరపాలెం ఏడవ వార్డులో 850 క్యూబిక్ లెటర్లు ఇన్ లైన్ స్టోరేజ్ రిజర్వాయర్ 2016 అక్టోబర్ 21న శంకుస్థాపన చేసి 2019లో పూర్తి చేశారు అప్పటి టిడిపి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. ఎన్నికలు కోడు రావడంతో ప్రారంభానికి నోచుకోలేదు. 2019-2024 వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా వాటర్ ట్యాంక్ ప్రారంభించకుండా శిథిలావస్థకు చేర్చారు. ఆ వాటర్ ట్యాంక్ కింద రాత్రి పగలు తేడా లేకుండా యువత, పెద్దలు మద్యం సేవిస్తూ పేకాటలాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. పిచ్చి మొక్కలు మొలిసిన పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు.ఇప్పటికైనా ట్యాంక్ ను పరంభించి మూలపాలెం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ సంకల్ప నగర్, రైలు పేట, తదితర ప్రాంతాలకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చొరవ చూపి ఆ ప్రాంత ప్రజలకు త్రాగునీరు వసతి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## నేడే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తృతీయ వార్షికోత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గిరిజన ప్రాంతమైన చెరువుకొమ్ము సుగాలి తండా గ్రామపంచాయతీలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయాన్ని నిర్మాణం చేసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేసి మూడేళ్లయింది కాగా ప్రతి ఏటా వార్షికోత్సవం చేస్తూ వచ్చారు అదే క్రమంలో ఈ ఏడాది తృతీయ వార్షికోత్సవం కూడా సాంప్రదాయబద్ధంగా శాస్త్రీయంగా వేద పండితుల తో సోమవారం గణపతి పూజతో ప్రారంభమై సాంప్రదాయ విధంగా ఉపవాసాలతోపూజలు నిర్వహిస్తారని గ్రామ పెద్దలు గ్రామ సర్పంచి సక్రు నాయక్ తెలిపారు. ఈ తృతీయ వార్షికోత్సవానికి మండలంలోని భక్తులంతా విచ్చేసి స్వామివారికి పూజలు చేసి



దర్శించుకునిభక్తులంతా తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు కోరారు కాగా కార్యక్రమం అనంతరం స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులకు గిరిజన భక్తులైన సుగాలీలు అన్న ప్రసాదం వితరణ చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్టు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కమిటీ వారు తెలిపారు.